ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు దేశ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలో కర్తవ్యపథ్ లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సైనిక వందనం స్వీకరించారు.
3. అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడానికి గణతంత్ర వేడుకలు దేశ పౌరులలో శక్తి , ఉత్సాహాన్ని పునరుద్దరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
4. ఈరోజు ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ , సిక్కిం, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలలో దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

## REPUBLIC DAY-EARLY

ఈరోజు దేశ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ వేడుకలలో జాతికి నాయకత్వం వహిస్తూ న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో సైనిక వందనం స్వీకరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచడంతో గణతంత్ర దినోత్సవ కవాతు ప్రారంభమైం ది. కవాతుకు ముఖ్య అతిథిలుగా హాజరవుతున్న యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయన్ తో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కర్తవ్య పథ్ కు ఉత్సవ బగ్గీలో వచ్చారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తర్వాత 21 తుపాకుల వందనంతో జాతీయ గీతం ఆలపించారు. భారతీయ వైమానిక దళ గ్రూప్ కెప్టెన్

శుభాంశు శుక్లాకు భారతదేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోకచక్రను రాష్ట్రపతి ముర్ము ప్రదానం చేశారు.

NSD

**PM REPUB/ VP REPUB**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడానికి గణతంత్ర వేడుకలు దేశ పౌరులలో శక్తి , ఉత్సాహాన్ని పునరుద్ధరించాలని ఆయన సోషల్ మీడియా పోస్ట్ లో ఆకాంక్షించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ భారతదేశం , విదేశాలలో ఉన్న పౌరులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయం , స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే ఆదర్శాలపై ఏర్పడిన భారతదేశం ఒక శక్తివంతమైన గణతంత్ర దినోత్సవంగా ఈ రోజును జరుపుకుంటుందని ఉపరాష్ట్రపతి ఒక సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల దార్శనికత , దూరదృష్టికి నివాళిగా మాత్రమే కాకుండా , ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడానికి, పౌరుల విధులు , బాధ్యతలను పునరుద్ఘాటించే రోజుగా కూడా ఈ వేడుక నిలుస్తుందని ఆయన అన్నారు. విభిన్న రంగాలలో దేశం సాధించిన అద్భుతమైన విజయాలు భారతీయ సంస్థల బలానికి నిదర్శనమని , 2047 వి కసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణంలో పౌరుల అంకితభావాన్ని , సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శిస్తాయని రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు.

NSD

**TG REPUBLIC DAY:**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యమని ప్రకటించారు.

**బైట్ ... గవర్నర్**

ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రూప్స్  పోలీస్ ఉద్యోగాల భర్తీని విజయవంతంగా పూర్తి చేశామని  , యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు ఉపాధి నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో భూ -భారతి యాప్, సన్న వడ్లకు  500  రూపాయల బోనస్ , మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం వంటి సంస్కరణలను ఆయన వివరించారు. ఉస్మానియా హాస్పిటల్ పునర్నిర్మాణం, మేడారం అభివృద్ధి, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని  వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదని  , వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

PTC, HYD

**RAJNATH-ARTICLE**

భారతదేశం ప్రజలే ముఖ్యం అనే గణతంత్ర రాజ్యమని, ఇక్కడ ప్రజాస్వామ్యం 'ప్రజల', 'ప్రజలచే' మాత్రమే కాకుండా, దృఢంగా 'ప్రజల కోసం' కూడా అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక ఆంగ్ల దినపత్రికకు  రాసిన  వ్యాసంలో  ప్రజాస్వామ్య గణతంత్ర వాగ్దానం  ప్రభుత్వం తన ప్రజలకు ఎంత నమ్మకంగా సేవ చేస్తుందో  అనే అంశంపై ఆధారపడి ఉంటుందని  అన్నారు. ప్రజలకు సేవ చేయడం అనేది శాశ్వత నిబద్ధత  , నిరంతర ప్రక్రియ అని  రాజ్ నాథ్  సింగ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ పు అభివృద్ధిని ఆయన తన వ్యాసంలో ప్రశంసించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ పౌరులకు రక్షణ మంత్రి తన శుభాకాంక్షలు కూడా తెలిపారు.

NSD

**REV PADMA AWARDS**

2026  సంవత్సరానికి ప్రభుత్వం  131  పద్మ అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డులలో ఐదుగురు పద్మ విభూషణ్, 13 మంది పద్మ భూషణ్, 113 మంది పద్మశ్రీ గ్రహీతలు ఉన్నారు. 16 మందికి ఈ  గౌరవాలను మరణానంతరం ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలలో  19 మంది మహిళలు ఉన్నారు. భారతదేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ

అవార్డులను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. అసాధారణ కృషి చేసిన సాధారణ భారతీయులను గుర్తించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ , ఈ సంవత్సరం పద్మ అవార్డులు దేశవ్యాప్తంగా అనేక మంది సామాన్యులను వరించాయి. పద్మభూషణ్ అవార్డు గ్రహీతల జాబితాలో నేపథ్య గాయని అల్కా యాగ్నిక్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి భగత్ సింగ్ కోష్యారి , తమిళనాడుకు చెందిన కల్లిపట్టి రామసామి పళనిస్వామి , కేరళకు చెందిన మలయాళ నటుడు మమ్ముట్టి ఉన్నారు. పియూష్ పాండే, వి.కె. మల్హోత్రా, శిబు సోరెన్ లకు మరణానంతరం పద్మభూషణ్ అవార్డులు లభించాయి. పశుసంవర్ధక, పాడి పరిశ్రమ విభాగానికి సంబంధించి తెలంగాణకు చెందిన మామిడి రామారెడ్డి, పరిశోధన విభాగంలో సీసీఎంబీ శాస్త్రవేత్త కుమారస్వామి తంగరాజు పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు . ఆంధ్రప్రదేశ్ నుంచి ఇండియన్-అమెరికన్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడి కి పద్మభూషణ్, సినీ నటులు రాజేంద్రప్రసాద్, మురళీ మోహన్ లకు, సంస్కృత పండితులు వెంపటి కుటుంబ శాస్త్రి, మరణానంతరం జి. బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. పద్మ అవార్డు గ్రహీతలను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అభినందించారు.

NSD

**VENEZUELA-US**

అమెరికాతో విభేదాలను దౌత్య మార్గాల ద్వారా పరిష్కరిస్తామని వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అన్నారు. ఈశాన్య వెనిజులాలోని ప్యూర్టో లా క్రజ్ శుద్ధి కర్మాగారంలో చమురు కార్మికులతో నిన్న జరిగిన కార్యక్రమంలో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ , బొలివేరియన్ దౌత్యం ద్వారా వాషింగ్టన్‌తో దీర్ఘకాలంగా ఉన్న వివాదాలను తన ప్రభుత్వం పరిష్కరిస్తుందని చెప్పారు. జనవరి 3న జరిగిన సంఘటనను ప్రస్తావిస్తూ , దక్షిణ అమెరికా రాజధాని ఒక విదేశీ శక్తి సైనిక దాడికి గురవుతుందని వెనిజులా ఎప్పుడూ ఊహించలేదని ఆమె పేర్కొన్నారు. అమెరికా దళాలు కారకాస్‌పై దాడి చేసి అధ్యక్షుడు నికోలస్ మదురో , అతని భార్యను బలవంతంగా స్వాధీనం చేసుకుని జాతీయ ఐక్యతకు పిలుపునిచ్చాయి. విదేశీ జోక్యం లేకుండా దేశీయ రాజకీయ సంభాషణల ద్వారా అంతర్గత విభేదాలను పరిష్కరించుకోవాలని వెనిజులా ప్రజలను కోరారు.

NSD

**WHO US WITHDRAWAL**

WHO నుండి వైదొలగాలని అమెరికా ఇచ్చిన కారణాలు 'అవాస్తవం' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) చీఫ్ అన్నారు. WHO డైరెక్టర్ జనరల్, టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ నిన్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ Xలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ చర్య అమెరికా , ప్రపంచానికి సురక్షితం కాదని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో WHOలో అమెరికా క్రియాశీల భాగస్వామ్యానికి తిరిగి వస్తుందని తాము ఆశిస్తున్నట్లు WHO డైరెక్టర్ జనరల్ చెప్పారు. అమెరికా ఉపసంహరణ నోటిఫికేషన్‌పై WHO ప్రకటనను కూడా ఆయన పంచుకున్నారు. పోలియో , HIV, ఎబోలా, ఇన్ఫ్లుఎంజా, క్షయ, మలేరియా, ఆహార భద్రత , వంటి ఇతర ప్రజారోగ్య ముప్పులపై, మశూచి నిర్మూలన సహా WHO సాధించిన అనేక గొప్ప విజయాలకు అమెరికా అందించిన సహకారాన్ని ఈ ప్రకటన తెలియజేసింది. ఇంతకు ముందు, WHO నుండి ఉపసంహరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వు లు జారీ చేశారు. రెండు రోజుల తర్వాత ఐక్యరాజ్యసమితి అధికారిక నోటీసును అందుకుంది. సంస్థ చార్టర్ ప్రకారం , నోటీసు ఇచ్చిన ఒక సంవత్సరం తర్వాత ఉపసంహరణ అమలులోకి వస్తుంది.

NSD

**IMD WEATHER**

ఈరోజు ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ , సిక్కిం, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలలో దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కేరళ , మాహేలోని ప్రదేశాలలో కూడా పగటిపూట ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD పేర్కొంది.

NSD

**SAFF**

మహిళల ఫుట్సల్ ఛాంపియన్‌షిప్‌లో, నిన్న బ్యాంకాక్‌లో శ్రీలంకపై 5-2 తేడాతో ఘన విజయం సాధించి భారత్ రన్నరప్‌గా నిలిచింది. సోనాలి మండల్ హ్యాట్రిక్‌తో అద్భుతంగా రాణించగా , మిథిలా రమణి, పూజా గుప్తా ఒక్కొక్క గోల్ చేశారు. ఈ విజయంతో ఆరు మ్యాచ్‌లలో 12 పాయింట్లతో భారత్ రెండవ స్థానంలో నిలిచింది . బంగ్లాదేశ్ ఛాంపియన్ గా నిలిచింది. ఫుట్సల్ (Futsal) అంటే "ఇండోర్ ఫుట్‌బాల్" లేదా "హాల్ ఫుట్‌బాల్" అని అర్థం , ఇది ఐదుగురు ఆటగాళ్లతో గట్టి నేలపై, చిన్న బంతితో ఆడే ఫుట్‌బాల్ క్రీడ.

NSD

**CRICKET T20:**

న్యూజిలాండ్ తో ఐదు మ్యాచ్‌ల T20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా నిన్న రాత్రి గౌహతిలో జరిగిన మూడవ మ్యాచ్ లో భారత్ , న్యూజిలాండ్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు సిరీస్‌లో 3-0 ఆధిక్యంలో ఉంది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో , భారత్ కేవలం 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి స్కోరును ఛేదించింది. అభిషేక్ శర్మ 20 బంతుల్లో 68 పరుగులు చేయగా , కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులు చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యారు.

NSD

**SANJIO DP-I 26-01-2026**

**REPUBLIC DAY-EARLY**

Nation is celebrating the 77th Republic Day today. President Droupadi Murmu is leading the Nation in celebrating the Republic Day from Kartavya Path in New Delhi. The ceremony commenced with the visit of Prime Minister Narendra Modi to the National War Memorial, where he led the nation in paying tributes to the fallen heroes by laying a wreath. President Droupadi Murmu arrived at Kartavya Path in a ceremonial buggy with the chief guests of the parade, the President of the European Council, Antonio Costa and the President of the European Commission, Ursula von der Leyen. The National Flag was unfurled, followed by the national anthem with a 21-gun salute. President Murmu conferred the Indian Air Force Group Captain Shubhanshu Shukla with India's highest peacetime gallantry

award, the Ashoka Chakra.

**<<<>>> PRIYA/1059**

**SHUKLA DP-I 26.01.2026**
**RAJNATH-ARTICLE**

Defence Minister Rajnath Singh today said that India is a People-First Republic, where democracy is not only 'of the people' and 'by the people', but also steadfastly 'for the people'. Writing an article for an English daily, the Minister said that the promise of a democratic republic is measured by how faithfully the State serves its people. Mr Singh added that serving people is an enduring commitment and a continuous process. Through his article, he highlighted India's journey under the leadership of Prime Minister Narendra Modi. The Defence Minister also extended his greetings to the citizens of the country on the occasion of 77$^{th}$ Republic Day.

**<<<>>> PRIYA/0955**

**SANJIO DP-II 26.01.2026**
**VENEZUELA AND US**

Venezuela's acting president Delcy Rodriguez said that differences with the United States would be resolved through diplomatic channels. Speaking at an event with oil workers at the Puerto La Cruz refinery in northeastern Venezuela yesterday, Rodriguez said her government would address long-standing disputes with Washington face to face through what she described as Bolivarian diplomacy. She further stated that Venezuela never imagined that a South American capital would be subjected to a military attack by a foreign power, referring to the event on 3rd January, when US forces attacked Caracas and took by force President Nicolas Maduro and his wife and called for national unity and urged Venezuelans to resolve internal differences through domestic political dialogue, without foreign interference.

**<<<>>> VISHAL/IANS/0950**

**SHUKLA MP-I 26.01.2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast dense fog

conditions today at isolated places over Sub-Himalayan West Bengal, Sikkim and Uttar Pradesh. The Met Department also predicted thunderstorms accompanied with Hailstorm in places over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan and Muzaffarabad today. Places over Kerala and Mahe are also expected to witness thunderstorms and lightning during the day.

**PRIYA/0759**

**SHUKLA MP-I 26.01.2026**

**REV. PADMA AWARDS**

The Government has announced 131 Padma awards for the year 2026. The awards comprises five Padma Vibhushan, 13 Padma Bhushan and 113 Padma Shri. Among the awardees, 19 are women and 16 honours are being conferred posthumously. Actors Dharmendra & Mammootty, **judge KT Thomas and politician VS Achuthanandhan,** singer Alka Yagnik and cricketer Rohit Sharma are prominent among them. A report:

**(V/C: ANKIT)**

***<u>Continuing the tradition of recognising ordinary Indians making extraordinary contributions, this year's Padma Awards acknowledge a wide spectrum of unsung heroes from across the country. The Padma Awards, one of the highest civilian honours of India, are announced every year on the eve of Republic Day. Late Bollywood actor Dharmendra Singh Deol has been awarded the Padma Vibhushan posthumously for his remarkable contribution in the field of arts. K.T. Thomas from Kerala in Public Affairs, N. Rajam from Uttar Pradesh in Arts, and P. Narayanan from Kerala in Literature have also been awarded the second-highest civilian honour. Former Kerala Chief Minister V.S. Achuthanandan has been awarded the Padma Vibhushan posthumously for his contribution to Public Affairs. Ankit Kumar Akashvani News Delhi.</u>***

The list of Padma Bhushan awardees includes playback singer Alka Yagnik, former Uttarakhand Chief Minister Bhagat Singh Koshyari, Kallipatti Ramasamy Palaniswamy from Tamil Nadu, and Malayalam actor Mammootty from Kerala. Other awardees include Nori Dattatreyudu, Vijay Amritraj, S.K.M. Maeilanandhan from Tamil Nadu, Shatavadhani R. Ganesh, banker Uday Kotak and Vellappally Natesan. Piyush Pandey, V.K. Malhotra

and Shibu Soren have been awarded the Padma Bhushan posthumously.

113 individuals have been named for Padma Shri awards, the fourth-highest civilian honour for distinguished service in fields such as arts, social work, public affairs, medicine, agriculture, literature, education and sports. Star Indian Batter Rohit Sharma, Praveen Kumar and , Captain of Indian Women Cricket team Harmanpreet Kaur, Baldev Singh, K Pajanivel, Savita Punia have been given Padma Shri for their contribution in the field of Sports.

**CB/ANKIT/0742**